ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -189 పేజీలు - 08 వెల - 04/- శనివారం 3 మే 2025

# అమరావతి ఒకశక్తి

## అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ




- చిరకాల స్వప్నం
- అమరావతి సాకారం కాబోతోంది
- స్వర్ణాంధ్ర నిర్మాణానికి
- అమరావతి ఎంతో కీలకం
- అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి
- ఇవన్నీ ఎపి ప్రగతికి..
- వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నగరంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా
- అండగా ఉంటానని హామీ

3లో.

### 60వేలకోట్ల పనులకు శంకుస్థాపనలు




ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు.








## సీడబ్ల్యూసీ భేటీ...

- పహల్గామ్ ఉగ్రదాడి, కులగణనపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- పహల్గామ్ దాడి అనంతర పరిణామాలపై ప్రభుత్వ వ్యూహంపై విమర్శ
- ఉగ్రవాదంపై పోరాటానికి కేంద్రానికి మద్దతు ఉంటుందని పునరుద్ఘాటన
- మృతి చెందిన వారికి అమరవీరుల హోదా కల్పించాలని రాహుల్ గాంధీ డిమాండ్
- కులగణన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ హర్షం

2లో

## సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ



2లో

## ఘోర రోడ్డు ప్రమాదం

### నలుగురు మృతి.



నంద్యాల **మే 2 ఆంధ్ర ప్రగతి:** ఆత్మకూరుమండలం, సిద్దాపురం చెరువు వద్దకర్నూలు,గుంటూరు ప్రధాన జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన సుమారు 20 మంది బొలెరో వాహనంలో శ్రీశైలం దైవదర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది.శ్రీశైలం నుంచి నుంచి కర్నూలు వైపు వస్తున్న బొలెరా వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు. ముగ్గురుమహిళలు ఓ పురుషుడు మృతిచెందగా సుమారు 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు



3లో

## చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు

మోదీ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని ధీమా

ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతామని వెల్లడి

## అమరావతిలో క్వాంటం వ్యాలీ...

- టెక్ దిగ్గజాలతో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందం
- అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు ఒప్పందం
- ఐబీఎం, టీసీఎస్, ఎల్%డ%టీతో ఎంవోయూ
- భారత్ లోనే తొలి, శక్తివంతమైన ఐబీఎం 'క్వాంటం సిస్టం 2' ఏర్పాటు
- 156 క్యూబిట్ హెరాన్ ప్రాసెసర్ తో కంప్యూటర్
- 2026 జనవరి 1న కార్యకలాపాల ప్రారంభ లక్ష్యం

అమరావతి **మే 2 ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం కంప్యూటింగ్ రంగంలో దేశానికే మార్గదర్శిగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. అమరావతిలో అత్యాధునిక క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ ఏర్పాటు కోసం నేడు ఐబీఎం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ లార్సన్ అండ్ టూబ్రో (%టాడు%) వంటి




దిగ్గజ సంస్థలతో అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా, టెక్నాలజీ దిగ్గజం ఐబీఎం.. భారతదేశంలోనే మొట్టమొదటి, అత్యంత శక్తివంతమైన 'క్వాంటం సిస్టం 2'ను మిగతాది 2లో...



3లో

## భూములిచ్చిన రైతుల త్యాగాలు మరువలేనివి

గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసింది : పవన్ కల్యాణ్

అమరావతి రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్న పవన్

# మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

**వంద పాకిస్థాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు - అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం**

**అమరావతి,మే 2 ఆంధ్ర ప్రగతి::**ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు



ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు.

అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్ట్‌లకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగకేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్ స్టాపబుల్ అన్నారు.

# సోనియా రాహుల్‌లకు ఢిల్లీ కోర్టు నోటీసులు

**- నేషనల్ హెరాల్డ్ కేసులో నోటీసులు జారీ**

**న్యూఢిల్లీ,మే 2 ఆంధ్ర ప్రగతి:**

నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు సమాధానం ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు.కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీ-సులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన



న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఛార్జిషీట్‌పై న్యాయబద్ధమైన విచారణ జరిగే సమయంలో ఎప్పుడైనా అవతలి పక్షంవారు తమ వాదనలు వినిపించే హక్కు ఉంటుందని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నే అన్నారు. దీనిపై తదుపరి విచారణను మే8కి వాయిదా వేస్తున్నట్లు- పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. కాబట్టి విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్' మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ (ఊ÷ఎస-।ప।ష ఉస।-షసశష।).. అందులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ(÷ఎశ ఏశర), రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీవల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఆస్తులున్న ప్రాంతాల్లో (దిల్లీ, ముంబయి, లఖ్‌నవూ) భవనాలకు నోటీసులు అంటించినట్లు వెల్లడించింది. కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు- ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లెయింట్ దాఖలు చేశారు. దీనిపై కోర్టు విచారణ చేపట్టింది.

# టిటిడి వినూత్న ప్రయోగం- ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా ఫీడ్‌బ్యాక్

**తిరుమల,మే 2 ఆంధ్ర ప్రగతి:** భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు టిటిడి ఓ కొత్త ఫీడ్‌బ్యాక్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇకపై భక్తులు తమ అభిప్రాయాన్ని వాట్సాప్ ద్వారా సులభంగా తెలియజేయవచ్చు.తిరుమల, తిరుపతిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌లను మొబైల్‌తో స్కాన్ చేస్తే వాట్సాప్‌లో టిటిడి అభిప్రాయ సేకరణ పేజీ ఓపెన్ అవుతుంది. ఇక్కడ భక్తులు తమ పేరు, విభాగం (అన్నప్రసాదం, శుభ్రత, కల్యాణకట్ట, లడ్డూ ప్రసాదం, లగేజ్, దర్శన అనుభవం, క్యూలైన్, గదులు మొదలైన వాటిని ఎంచుకోవాలి. అనంతరం, అభిప్రాయం తెలిపేందుకు టెక్స్ట్ లేదా వీడియో




ఫార్మాట్ ను ఎంచుకోవచ్చు. సేవా ప్రమాణాన్ని ఉత్తమం, సగటు-మరింత మెరుగుదల అవసరం, లేదా బాగాలేదుగా రేట్ చేయాల్సి ఉంటుంది. భక్తులు తమ అభిప్రాయాన్ని గరిష్ఠంగా 600 అక్షరాల పరిమితిలో టైప్ చేయవచ్చు లేదా వీడియోగా అప్‌లోడ్ చేయవచ్చు. అభిప్రాయం సమర్పించిన వెంటనే, మీ అభిప్రాయం విజయవంతం గా నమోదు చేయబడింది. మీ విలువైన ఫీడ్‌బ్యాక్‌కు ధన్యవాదాలు అనే ధృవీకరణ సందేశం వస్తుంది. భక్తుల నుండి అందిన అభిప్రాయాలను టిటిడి యాజమాన్యం పరిగణనలోకి తీసుకుని సేవల ప్రమాణాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటుంది.

# ఏపీ లిక్కర్ స్కామ్... ప్రారంభమైన రాజ్ కసిరెడ్డి

# వారం రోజుల సిట్ విచారణ

**రాజ్ కసిరెడ్డిని సిట్ కస్టడీకి**
**అనుమతించిన ఏసీబీ కోర్టు**
**విజయవాడ సిట్ కార్యాలయంలో**
**కొనసాగుతున్న దర్యాప్తు**
**జగన్ సన్నిహితుడిగా రాజ్ కు గుర్తింపు**

**మే 2 ఆంధ్ర ప్రగతి:**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తమ అదుపులోకి తీసుకున్నారు. వారం రోజుల పాటు కసిరెడ్డిని విచారించేందుకు విజయవాడ ఏసీబీ కోర్టు నిన్న అనుమతినిచ్చిన నేపథ్యంలో, సిట్ అధికారులు ఈ ఉదయం ఆయనను కస్టడీలోకి తీసుకున్నారు. రాజ్ కసిరెడ్డి వైసీపీ అధినేత జగన్ కు సన్నిహితుడని ప్రచారంలో ఉంది.విజయవాడ జిల్లా జైలులో ఉన్న కసిరెడ్డిని సిట్ అధికారులు ముందుగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.



అనంతరం, పూర్తిస్థాయి విచారణ నిమిత్తం ఆయన్ను సిట్ కార్యాలయానికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన విచారణ కొనసాగుతోంది. కోర్టు ఆదేశాల ప్రకారం, వారం రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కసిరెడ్డిని విచారించి, తిరిగి జిల్లా జైలుకు అప్పగించనున్నారు.

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధాన రూపకల్పన నుంచి, డిస్టిలరీలకు అనుమతులు, నెలవారీ మామూళ్ల వరకు మొత్తం వ్యవహారం కసిరెడ్డి కనుసన్నల్లోనే నడిచిందని, ఈ క్రమంలో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని సిట్ అధికారులు ఇప్పటికే ప్రాథమికంగా గుర్తించారు. ఈ నేపథ్యంలోనే, కేసు లోతుపాతులను వెలికితీసేందుకు కసిరెడ్డిని పది రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సిట్ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ అనంతరం, కోర్టు వారం రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ కుంభకోణం వెనుక ఎవరెవరు ఉన్నారు, ఎవరి ఆదేశాలతో ఈ వ్యవహారం నడిచిందనే కోణంలో సిట్ అధికారులు లోతైన దర్యాప్తు జరుపుతున్నారు. గత ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగానే ఈ వ్యవహారం నడిచిందన్న ఆరోపణల నేపథ్యంలో, నాటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలు, పాత్రపై సిట్ దృష్టి సారించినట్లు సమాచారం.

# అమరావతిలో క్వాంటం వ్యాలీ...

**(మొదటి పేజి తరువాయి)**

అమరావతిలో నెలకొల్పనుంది. ఇది 156 క్యూబిట్ సామర్థ్యం కలిగిన అత్యాధునిక హెరాన్ ప్రాసెసర్‌తో పనిచేస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక క్వాంటం వ్యాలీ కార్యకలాపాలను 2026 జనవరి 1 నాటికి ప్రారంభించాలని లక్ష్యంగా నిర్దేశించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గతంలో ఐటీ విప్లవానికి ఏపీ ఊతమిచ్చినట్లే, ఇప్పుడు క్వాంటం విప్లవానికి కూడా నాయకత్వం వహిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. "ఇది ఏపీకే కాదు, దేశానికే చారిత్రక దినం" అని ఆయన అన్నారు. భవిష్యత్ పాలనకు, ఆవిష్కరణలకు క్వాంటం కంప్యూటింగ్ పునాది అవుతుందని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిని క్వాంటం వ్యాలీగా తీర్చిదిద్దాలన్నారు. హైటెక్ సిటీని 15 నెలల్లో నిర్మించిన అనుభవంతో, దీన్ని కూడా వేగంగా పూర్తి చేస్తామని, ఎల్%డ%టీకి ఇప్పటికే స్థలం కేటాయించామని తెలిపారు. పనుల పర్యవేక్షణకు రెండు కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.భారత్‌లో ఐబీఎం క్వాంటం సిస్టం 2ను స్థాపించడం దేశ క్వాంటం ప్రయాణంలో కీలక మలుపు అని ఐబీఎం క్వాంటం వైస్ ప్రెసిడెంట్ జే గాంబెట్టా అన్నారు. ఈ భాగస్వామ్యం క్వాంటం అల్గారిథమ్‌ల అభివృద్ధిని వేగవంతం చేస్తుందన్నారు. క్వాంటం, క్లాసికల్ వ్యవస్థల అనుసంధానంతో జీవశాస్త్రం, మెటీరియల్ సైన్స్ వంటి రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయని టీసీఎస్ సీటీవో డాక్టర్ హారిక్ విన్ తెలిపారు. ఈ ప్రాజెక్టుతో పరిశోధన, అభివృద్ధికి ఊతం లభిస్తుందని టీసీఎస్ ప్రతినిధులు పేర్కొన్నారు

# సీడబ్ల్యూసీ భేటీ...

- **పహల్గామ్ ఉగ్రదాడి, కులగణనపై ఖర్గే కీలక వ్యాఖ్యలు**
- **కులగణన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ హర్షం**

**మే 2 ఆంధ్ర ప్రగతి:**

పహల్గామ్ ఉగ్రదాడి జరిగి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం వద్ద స్పష్టమైన వ్యూహం కొరవడిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు రెండు గంటల పాటు జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చించినట్లు ఖర్గే తెలిపారు.కులగణనపై తమ డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించడంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. ప్రజా సమస్యలపై నిజాయతీగా పోరాడితే, మొండి ప్రభుత్వమైనా తలవంచక తప్పదని రాహుల్ గాంధీ నిరూపించారని పేర్కొన్నారు. అయితే, కులగణన ప్రక్రియ పూర్తయ్యేంత వరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించినప్పటికీ, దానిని ప్రకటించిన సమయం మాత్రం ఆశ్చర్యానికి గురిచేసిందని ఖర్గే వ్యాఖ్యానించారు. తమ పార్టీ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గిందని, అయితే ఈ నిర్ణయం వెనుక ఉద్దేశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు.పహల్గామ్ ఉగ్రదాడి అనంతర పరిస్థితులు, భద్రతా వైఫల్యాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. దేశ ఐక్యత, సమగ్రతకు భంగం కలిగించే ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలన్నీ మద్దతుగా నిలుస్తాయని మరోసారి స్పష్టం చేశారు.ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ గాంధీ పరామర్శించారని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని, మృతులకు అమరవీరుల హోదా కల్పించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఉగ్రవాదాన్ని సమష్టిగా ఎదుర్కోవాలని సీడబ్ల్యూసీ అభిప్రాయపడినట్లు ఖర్గే వివరించారు

# ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

**అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి**

**హైదరాబాద్,మే 2 ఆంధ్ర ప్రగతి:**కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజులకస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు.




ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు- ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు- ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మర్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర పోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు- ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి.

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

## నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,మే 2 ఆంధ్ర ప్రగతి:**తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి దశలో మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. రెండోదశలో మే 30 నుంచి జూన్ 8 వరకు



దరఖాస్తుల స్వీకరణ చేపడతారు. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడోదశలో జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అవుతాయి.

# అమరావతి ఒక శక్తి



## అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ



**అమరావతిమే 2 ఆంధ్ర ప్రగతి:**
ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు. తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జిలు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది.
దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో లిఖించదగ్గ పునర్నిర్మాణ రోజు



## అమరావతి పునర్నిర్మాణ సభలో సిఎం చంద్రబాబు

అమరావతి రాజధాని పున:ప్రారంభోత్సవం జరిగిన రోజు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే రోజని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ఐదు సంవత్సరాలు రాజధాని పనులు ఆగిపోయాయని, విధ్వంసం జరిగిందని అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని పున:ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ' ఈ రోజు చాలా గొప్ప రోజు. చరిత్రలో శాశ్వతంగా లిఖించదగ్గ రోజు. ఆ రోజు అమరావతి పనులకు ప్రధాని మోదీ గారు శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాలు విధ్వంసం జరిగింది. పనులు నిలిచిపోయాయి. మళ్లీ ప్రధాని మోదీ గారే పున:ప్రారంభం చేస్తున్నారంటే.. దీనికంటే మంచి రోజు చరిత్రలో ఇంకోటి లేదని అన్నారు. ఉగ్రవాదం గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. ' ముందుగా మీ అందరికీ ఓ విషయం చెప్పాలి. గతంలో మోదీ గారిని ఎప్పుడు కలిసినా.. చాలా ఆహ్లాదకరంగా ఉండేవారు. కానీ, మొన్న అమరావతి కార్యక్రమానికి పిలవడానికి వెళ్లాను. ఆ మీటింగ్ చాలా గంభీరంగా సాగింది. దీనికి కారణం.. ' నా దేశ ప్రజలు ఉగ్రవాదుల దాడిలో చనిపోయారు' అన్న ఆవేదన మోదీ గారిలో చూశాను. ఈ సందర్భంగా మీ అందరి తరపునా ఆయనకు నేనో విజ్ఞప్తి చేస్తున్నాను. ఉగ్రవాదాన్ని అణిచివేయడానికి మోదీ, కేంద్రం తీసుకునే నిర్ణయాలకు మేము అండగా ఉంటాం' స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం గురించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ' రైట్ -టైం .. రైట్ లీడర్ ఫర్ ది నేషన్.. దట్ ఈజ్.. నరేంద్ర మోదీజీ. చాలా దృఢమైన నాయకుడు.. బ్యాలెన్స్ కలిగిన నాయకుడు. ప్రపంచం నలుమూలలా ఉన్న ప్రజలందరూ మోదీ నాయకత్వాన్ని మెచ్చుకుంటున్నారు. నరేంద్ర మోదీ తన 11 ఏళ్ల పాలనలో ప్రపంచ ఎకానమీలో దేశాన్ని 10 స్థానం నుంచి 5వ స్థానానికి తీసుకువచ్చారు. ఈ సంవత్సరం జపాన్‌ను వెనక్కు నెట్టి 4వ స్థానంలోకి రాబోతోందని అన్నారు. ఈ సందర్భంగా వందేమాతరం అంటూ ప్రజలను ఉత్తేజితులను చేయగా మోడీ కూడా వంత కలిపారు. వందేమాతరం.. భారత్ మాతాకీ జై అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు. ప్రజలతోనూ సీఎం నినాదాలు చేయించారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదు.. ఐదు కోట్ల మంది ప్రజల సెంటిమెంట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం,
ఆత్మవిశ్వాసం, ఆశలు, ఆకాంక్షలకు ఈ నగరమే ప్రతిరూపమన్నారు. ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29 వేల మంది రైతులు ఏకంగా 34వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కింద ఇచ్చారంటే.. దేశానికే కాదు.. ప్రపంచానికే ఇదో చరిత్ర అన్నారు. అలాంటి అమరావతి నగర నిర్మాణం తలపెడితే.. గత ఐదేళ్లలో ఎలాంటి విధ్వంసం జరిగిందో చూశామన్నారు.సరైన సమయంలో.. సరైన నేత దేశాన్ని పాలిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోదీ నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండేది. ప్రస్తుతం ఐదో స్థానానికి ఎదిగింది. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుంది. ఒకవైపు అభివృద్ధి మరోవైపు పేదరిక నిర్మూలనకు మోదీ కృషి చేస్తున్నారు. కులగణన చేయాలని ఇటీవల మోదీ నిర్ణయం తీసుకున్నారు. ఇదో గొప్ప నిర్ణయం అని ప్రశంసించారు. గత ఎన్నికల్లో ప్రజలంతా ఓట్లేసి గెలిపించారు. మోదీపై నమ్మకం, తెదేపా, జనసేన కలిసి పనిచేస్తే రాష్ట్రం మొత్తం తిరగబడింది. 93శాతం హిట్‌రేట్ వచ్చింది. మేం అధికారంలోకి వచ్చేసరికి ఆర్థిక వ్యవస్థ అగమ్య గోచరం. ఏం









# భూములిచ్చిన రైతుల త్యాగాలు మరువలేనివి

## మీరిచ్చింది భూమి కాదు...రాష్ట్రానికి భవిష్యత్

## అమరావతి పునర్నిర్మాణ సభలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



రాజధాని నిర్మాణానికి 34000 ఎకరాలు ఇచ్చిన 29 వేల పైచిలుకు రైతులుకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నమస్కారాలు తెలిపారు. అమరావతి రైతులు ఐదు సంవత్సరాలుగా నలిగిపోయారని.. రోడ్ల మీదకు వచ్చి, ముల్లకంచెలపై కూర్చొని, పోలీసులు లాఠీ దెబ్బలు తిని, కేసులు పెట్టించుకున్నారని గుర్తు చేశారు. 2000 రైతుల ప్రాణాలు కోల్పోయాయని చెప్పారు. రైతులు నలిగి బాధపడి, తమ కన్నీళ్లు తుడిచేవారు ఉన్నారా? అని చాలామంది మహిళలు రైతులు ఆ రోజుల్లో తను అడిగిన సన్నివేశాన్ని గుర్తు చేశారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి తెలుస్తుందా? అని రైతులు అడిగినట్లు తెలిపారు. మోడీకి ఏదీ ఉండదని.. అమరావతి శాశ్వత రాజధాని అని మోడీ నమ్మారని ఆరోజు చెప్పినట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం మరోసారి మోడీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణం పున ప్రారంభం జరుగుతుందన్నారు. 5 కోట్ల మంది ప్రజలకు సంబంధించి ఈ రాజధాని ఒక హబ్ లాంటిదని, ఓ ఇల్లు లాంటిదన్నారు. రైతులు పడ్డ బాధలను గుర్తు చేసిన డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ నాటి రోజులను గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు నా శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. గత ఐదేళ్లలో మీరు పడ్డ బాధలు, మీరు తిన్న లాఠీ దెబ్బలు, మీరు అనుభవించిన అవస్థలు అన్ని మా మనసులో ఉన్నాయి. దివ్యాంగులను కూడా లాఠీతో కొట్టడం, నా గుండెల్లో ఇప్పటి వరకు ఇలాగే ఉంది. ఆ బాధను నేను మర్చిపోలేను. దీనికి సజీవ సాక్షి నేడు ఈ అమరావతి రాజధాని పునః ప్రారంభం. ఆరోజు మహిళలు విద్యార్థులు చేసిన పోరాటాల త్యాగానికి జవాబుదారీ తరంగా ఉంటాం. అమరావతి మహిళా రైతుల పాత్ర ప్రత్యేకమైనద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అమరావతి రైతులు గత ఐదేళ్లు పోరాడారని.. అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని మాటిచ్చాం.. గత ప్రభుత్వం అమరావతి భవిష్యత్‌ను తుడిచి పెట్టేసింది.. అమరావతి రైతులు ధర్మ యుద్ధంలో గెలిచారు.. అమరావతి ప్రపంచస్థాయి రాజధానికి మారుతుంది.. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రధాని మోడీ అమరావతి పునఃనిర్మాణ సభకు వచ్చారు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలో ఉండటంతో వేగంగా అభివృద్ధి జరుగుతుంది.. మ్యాచింగ్ గ్రాంట్లు- కూడా ఇవ్వని కారణంగా గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కుంటుపడింది.. 20 ఏళ్ల ముందే భవిష్యత్‌ను ఊహించి ప్రణాళికతో ముందుకు వెళ్ల గల నేత చంద్రబాబు. అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ దేశమే తన కుటుంబంగా చేసుకుంటూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోదీకి రాష్ట్ర ప్రజల తరపున నమస్కారాలు తెలియచేశారు. ప్రస్తుతం దేశంలో కీలక పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఎంతో బిజీ షెడ్యూల్ మధ్య కూడా ప్రధాని అమరావతికి రావడం చాలా సంతోషకరమని పవన్ అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాదుల దాడితో నిబ్బరంగా ఉన్న ప్రధాని మోదీకి ఆ కనకదుర్గమ్మ బలాన్ని ప్రసాదించాలని పవన్ కళ్యాణ్ ప్రార్థించారు. దేశంలో ఉగ్రదాడి అనంతరం క్లిష్ట పరిస్థితుల్లో కూడా.. ప్రధాని మోదీ మన కోసం అమరావతికి వచ్చారని పవన్ గుర్తు చేశారు. ఏపీపై మోదీ నిబద్ధతకు ఇదే నిదర్శనమని పవన్ స్పష్టం చేశారు.అమరావతి రైతులు, రాష్ట్ర ప్రజలు ధర్మ యుద్ధంలో విజయం సాధించారని పవన్ చెప్పారు. అమరావతి పనులు పు:న

# వేదికపై ఆసక్తికర సన్నివేశం

## పవన్‌కు చాక్లెట్ ఇచ్చి ఆశ్చర్య పరచిన మోడీ




అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ వేడుక అమరావతిలో పెద్దెతున్న జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ హాజరయ్యారు. అమరావతిలో ఏర్పాటు చేసిన సభలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కి ప్రధాని మోడీల మధ్య ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఏర్పాటు చేసిన సభా వేదికపై ముఖ్య నేతలందరూ కూర్చొని ఉండగా..పవన్ ప్రసంగించారు. అనంతరం ప్రధాని మోడీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను దగ్గరకు పిలిచారు. దానితో ప్రధాని మోడీ ఎందుకు పిలిచారో తెలియని పవన్ కళ్యాణ్ హడావిడిగా ఆయన దెగ్గరికి వచ్చారు. ఆ తర్వాత ప్రధాని తన వద్ద ఉన్న చాక్లెట్ ను పవన్ కు ఇవ్వడంతో వేదికపై ఉన్న వారితో పాటు, సభ ప్రాంగణంలో ఉన్న వారి మధ్య నవ్వులు విరబూశాయి. మొదట మోడీ చాక్లెట్ ఇచ్చిన తర్వాత.. మొదట ప్రధాని, సీఎం చంద్రబాబు నవ్వారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసి వారితో కలిసి ఆయన కూడా నవ్వేశారు. ఆ తర్వాత మోడీకి రెండు చేతులతో నమస్కరించి నవ్వుతూ తన కుర్చీలో కూర్చున్నాడు పవన్ కళ్యాణ్. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల,మే 02:**
బీసీ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణలను సద్వినియోగపరచుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని బీసీ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతూ ప్రాథమిక టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలందరూ చక్కగా సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. మహిళా సాధికారత కింద ప్రాథమిక టైలరింగ్ శిక్షణపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ మరియు కాపు (బలిజ) మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500 మంది లబ్ధిదారులకు శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రతి అభ్యర్థికి ఒక దర్జీ మోడల్ కుట్టుమిషన్ పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 3441 మందికి శిక్షణ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు. ఈ నేపథ్యంలో 11,105 మంది బిసిలు, 96మంది కమ్మ, 691 మంది రెడ్డి , 871మంది కాపు (బలిజ), 344 మంది ఈబిసీలు , 308 మంది ఆర్య వైశ్య, 34 మంది బ్రాహ్మణ, ఒకరు క్షత్రియ కులాలకు చెందిన వారు టైలరింగ్ శిక్షణ కొరకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు.
ఇప్పటి వరకు జిల్లాలో 25 టైలరింగ్ శిక్షణ సెంటర్ లు ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. అన్ని కేంద్రాలలో మొత్తం 2827 మంది మహిళలు టైలరింగ్ శిక్షణ తరగతులకు హాజరవుతున్నారన్నారు. ఇందులో 2381మంది బిసిలు, 5మంది కమ్మ, 104 మంది రెడ్డి, 150 మంది కాపు (బలిజ), 122 మంది ఈబిసీలు, 58 మంది ఆర్య వైశ్య, 6మందిబ్రాహ్మణ, ఒకరు క్షత్రియ కులాల వారు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ పొందిన మహిళలందరూ స్వయం ఉపాధితో జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.



# నీట్ పరీక్షలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించండి.

**-ఎలెక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్రప్రగతి నంద్యాల, మే 02:**
దేశ వ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) పరీక్ష నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో నీట్ పరీక్షల సిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈ నెల 4వ తేదీన నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్టు (నీట్) పరీక్షలు జిల్లాలో ప్రథమంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్ లను ఆదేశించారు. జిల్లాలో మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాలైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బస్టాండ్ సమీపంలో ఉన్న గవర్నమెంట్ హై స్కూల్, టేక్కే జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల తదితర కళాశాలలో 1172 మంది విద్యార్థులు నీట్ పరీక్షలకు హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు అడ్మిట్ కార్డు, ఆధార్, పాన్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ తదితర గుర్తింపు కార్డులతో పాటు





పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటో తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలన్నారు. మ.2.గం.ల నుంచి సా.5.గం.ల వరకు ఆఫ్ లైన్ విధానంలో పరీక్ష జరగనున్నందున ఉ.11 గం.ల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. మ.1.30.గం.ల తరువాత విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతి లేదన్నారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రతి పరీక్షా కేంద్రంలో 2 వీల్ చైర్లను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిధిలో ఏ ఒక్క చిన్న సంఘటన కూడా జరగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. పట్టణంలో అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసి ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో చల్లటి తాగునీరు, తగిన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు. నీట్ పరీక్షల నియమ నిబంధనలను తప్పక పాటించాలని కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు అత్యంత ఒత్తిడితో నీట్ పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో ఇన్విజిలేటర్లు విద్యార్థుల పట్ల సానుకూలతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.
అనంతరం నీట్ పరీక్షలపై పాటించాల్సిన నియమ నిబంధనల పై జిల్లా కో-ఆర్డినేటర్ సత్యనారాయణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చీఫ్ సూపరింటెండెంట్లకు వివరించారు.



# అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన టీడీపి యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**
నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లో ఉన్న శ్రీ కాళికాంబ చంద్రశేఖర్ స్వామి దేవస్థానం ప్రాంగణంలో కాళీమాత సేవాసమాజ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఉమ్మడి జిల్లాల చార్టర్ గవర్నర్ బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్త, కాళీమాత సేవా సమాజ అధ్యక్షులు ఆరవేటి వాసు, సభ్యులు విజయ్, రమేష్, తిమ్మయ్య, హరి, రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కిరణ్, ఉప్పరీ సురేష్, మల్లిపెద్ది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# బాల్యవివాహాల నిర్మూలణ కోసం ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 02:** బాల్య వివాహాల రహిత దేశమే మన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని బాల్య వివాహాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు. బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లదండ్రులు అవగాహన కల్గి ఉండాలని బాల్య వివాహాల నిర్మూలణకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాల్యవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల కొన్ని సందర్భాలలో అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి తల్లిదండ్రుల కు పూర్తి అవగాహన కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చెయ్యలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి వేడుకుంటున్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రధానంగా కలిగే నష్టాలతోపాటు బాలికల విద్య, ఆరోగ్యంతోపాటు హక్కులపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా చట్ట రిత్య నేరమని బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగితే సామాజిక బాధ్యతగా 100 గాని లేదా సంబంధిత అధికారికి సమాచారం అందించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల మహిళల్లో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహాలు తల్లీబిడ్డకు శ్రేయస్కరం కాదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధుల మంజూరు.

**-ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 02:**



నంద్యాల జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శుక్రవారం అమరావతిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రూ.967 కోట్లతో నంద్యాల - యర్రగుంట్ల మధ్య రైల్వే లైన్ ఏర్పాటు,రూ.2.25 కోట్లతో కొనసాగుతున్న 3 పార్కుల అభివృద్ధి పనులు, రూ.39.89 కోట్లతో నంద్యాల - డోన్ మధ్య రోడ్డు ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు, అమృత్ పథకం కింద 5047 కుళాయి కనెక్షన్లు జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, నంద్యాల జిల్లా అభివృద్ధికి నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐ టీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు చెప్పారు.

# కల్వకుర్తి- నంద్యాల 167 కె జాతీయ రహదారి పనులకు ప్రధాన మంత్రి శంకుస్థాపన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 02:**




ఆంధ్రప్రదేశ్ పరిధిలోని నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సప్త నదుల సంగమేశ్వరం నుంచి నంద్యాల వరకు, నంద్యాల నుంచి జమ్మలమడుగు వరకు నిర్మాణం జరుగబోయే కల్వకుర్తి - నంద్యాల 167 కె జాతీయ రహదారి నిర్మాణం పనులను శుక్రవారం అమరావతి కేంద్రంగా, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమక్షంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐ టీ, విద్యాశాఖ మంత్రుల చేతుల మీదుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. నంద్యాల నుంచి కర్నూలు / కడప సరిహద్దు సెషన్ వరకు పేవ్ షోల్టర్లతో రెండు వరుసల జాతీయ రహదారి విస్తరణ పనులకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శంకుస్థాపన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సమక్షంలో శంఖుస్థాపన చేశారు.

# భారతీయ తత్త్వ చింతనపై చెరగని ముద్ర వేసిన ఆచార్యులు ఆదిశంకరులు.

**-ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి వేడుకలు.**

**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ మే 02:**



అద్వైత సిద్ధాంతకర్త ఆదిశంకరాచార్యులు దైవాంశ సంభూతుడని, అతి పిన్న వయసులోనే అపారమైన ప్రజ్ఞ, శాస్త్ర పాండిత్యాని కలిగిన ధీశాలి అని ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు అన్నారు. ఆళ్ళగడ్డ పట్టణం మల్లిఖార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా వారు శంకరవైభవంపై ప్రవచించారు. ముప్పై రెండు సంవత్సరాల వయసులోనే దేశం నలుచెరగులా పీఠాలను ఏర్పాటు చేసి, ఈ దేశ, సంస్కృతులను కాపాడుటకు కృషి చేసిన కారణ జన్ముడని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు, అలంకరణ, గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకరాచార్య ఆలయ ధర్మకర్త విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్, బెంగుళూరు ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శేష శైలేంద్ర ఐ ఆర్ ఎస్ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంకరాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 17వ ఏఐవైఎఫ్ జాతీయ మహాసభ లను జయప్రదం చేయండి.

**-ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు.**




**ఆంధ్ర ప్రగతి బేతంచెర్ల మే 02:**నంద్యాల జిల్లా ప్రాంతం నుండి యువతి యువకులు తరలివచ్చి తిరుపతిలో జరగబోయే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు పిలుపునివ్వడం జరిగింది.అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి నాగరాముడు మాట్లాడుతూ స్థానిక నంద్యాల సిపిఐ పార్టీ కార్యాలయంల ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలకు సంబందించిన పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 15 నుంచీ 18 వరకు చారిత్రాత్మక నగరమైన తిరుపతిలో మొట్ట మొదటి సారిగా యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్)జాతీయ మహాసభలు జరగబోతున్నాయన్నారు.ఈ మహా సభలు చాలా ప్రాధాన్యతతో కూడుకున్నవని,దేశంలోని మొత్తం 29 రాష్ట్రాల నుండి యువజన సమాఖ్య ప్రతినిధులు వస్తున్నారని,వేలాది మంది , యువతి,యువత తిరుపతినగరంలో జరిగే భారీ ర్యాలీలో కదం తొక్కబోతున్నారని,సుమారు వెయ్యి మంది ప్రతినిధులతో సభ మూడు రోజుల పాటు ఈ మహాసభలు జరుగుతాయన్నారు.దేశంలో పేరుకుపోతున్న నిరుద్యోగం,అశాంతి,ప్రాంతీయ,మత తత్వ విధానాలు,జాతీయ విద్యా విధానం,ఉపాధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి,భవిషత్ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు.కావున విద్యార్థులు,యువకులు ఈ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ మండల నాయకులు రవి, ఎల్లకృష్ణ ,మధు , ప్రదీప్,సాయి, దుస్వంతు,నాగరాజు, సూర్యతేజ,బాలరాజు సుధ, అజమ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## "బైర్లూటి రోడ్డు ప్రమాద ఘటనపై సంతాపం వ్యక్తం చేసినమంత్రి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:** నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం బైర్లూటి సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఆదోనికి చెందిన నలుగురు వ్యక్తులు దుర్మరణం చెందడం అత్యంత బాధాకరం.శ్రీశైలం దర్శనానికి వెళ్లి తిరిగొస్తుండగా ఈ విషాదకర ఘటన చోటుచేసుకోవడం గుండెను కలచివేస్తోందని ఎన్ ఎండి ఫరూక్ తెలిపారు. ఈ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించాను.మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. మృతుల కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా ఎన్ ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా





**కర్నూలు, మే 2 ఆంధ్ర ప్రగతి:**కిశోరి వికాసం ద్వారా బాలికల సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కిశోరి వికాసం-వేసవి శిక్షణ కార్యక్రమాల ప్రణాళిక మే 2వ తారీకు నుండి జూన్ 10 వరకు పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం 'కిశోరి వికాసం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు..ఈ కార్యక్రమం ద్వారా విద్య, ఆరోగ్యం, నైపుణ్యం, ఎదుగుదల, పోటీతత్వం, వ్యక్తిగత శుభ్రత వంటి 12 అంశాలపై బాలికలకు అవగాహన కల్పించనున్నారని కలెక్టర్ తెలిపారు.. బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆడపిల్లలు స్కూల్ డ్రాప్ అవుట్ లు కకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు..బాలల హక్కుల చట్టం పోస్కో గురించి పూర్తి అవగాహన కలిగించాలని కలెక్టర్ సూచించారు.ఐసీడీఎస్ తోపాటు డీఆర్డీఏ, మెప్మా, విద్య, వైద్య, పోలీసు శాఖలు, ఇంటర్ బోర్డు, ఎస్ఎస్ఏ, స్కిల్ డెవలప్మెంట్, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమం విజయవంతమయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నిర్మల , డి ఎం హెచ్ ఓ శాంతి కళ, డిసిపిఓ శారద , లీగల్ ఆఫీసర్ శ్రీలక్ష్మి , సామాజిక కార్యకర్త నరసింహులు మరియు కౌన్సిలర్ నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఫలితాలు 57 ఉప కులాలకు అందాలి



**కర్నూలుమే 2 ఆంధ్ర ప్రగతి:**
ఎస్సీ వర్గీకరణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేసినందుకు ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేశం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. కర్నూలు లోని ఎస్సీ 57 ఉపకులాల హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 57 ఉపకులాలు ఎస్సీ వర్గీకరణ ఫలాలను పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.కుల ధృవీకరణ పత్రాలను పొందలేనటు వంటి ధీనమైన స్థితిలో 57 ఉపకులాలు ఉన్నాయన్నారు. మాలమాదిగలకు కులధృవీకరణ పత్రాలు తహసీల్దార్ ఒకటి లేదా రెండు రోజుల్లో ఇస్తుంటే మిగిలిన 57 ఉపకులాల వారికి కలెక్టర్, ఆర్డీవో ఇస్తుండడంతో ఆరు నెలల నుంచి సంవత్సరం సమయం పడుతుందన్నారు. అందరికీ తహసీల్దార్ అధికారి ద్వారానే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వాలని బైరి వెంకటేశం కోరారు.కొన్ని కులాలకు కుల ధృవీకరణ పత్రాలు ఇంతవరకు లేవన్నారు. ఇలాంటి వారికి కులధృవీకరణ పత్రాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 57 ఉపకులాల వారికి 57 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి 2వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో బైరి వెంకటేశంతో పాటు శివయ్య, వెంకటన్న,బుజ్జి, మౌలాలి, మోచి లోకేష్, బుడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

## పురుగులమందు త్రాగి ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ మృతి



**అవుకు, మే 2 ఆంధ్ర ప్రగతి:**
నంద్యాల జిల్లా అవుకు మండలానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ ఏప్రిల్ 25వ తేదీన ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హైదరాబాద్ ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏఆర్ విభాగంలో పనిచేస్తున్న ఆయన ప్రస్తుతం డీఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తునాడు. అవుకు ఏఆర్ కానిస్టేబుల్ కృష్ణ స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు

# సనాతన ధర్మం గురించి మాట్లాడే హక్కు వైసీపీ నాయకులకు లేదు.

**ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ మే 02:**
ఆళ్లగడ్డ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే నైతిక రాజకీయ విలువలు వైఎస్ఆర్సిపి నాయకులకు లేవని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో శాసనసభ్యులు, మంత్రులు వందల కొద్ది దేవాలయాల మీద , దేవుళ్ళ విగ్రహాల మీద దాడులు జరిగితే, విగ్రహాల తలే కదా విరిగింది వేరే విగ్రహాలు పెట్టిస్తాము, కాల్చింది రథమే కదా కొత్త రథం తయారు చేపిస్తామని సనాతన ధర్మాన్ని, హిందువులు మనోభావాలను కించపరిచేలాగా వ్యాఖ్యలు చేసిన వైయస్సార్సీపి నాయకులు మరిచిపోయారా అని ప్రశ్నించారు. హిందూ దేవుళ్ళ మీద, సనాతన ధర్మం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని తెలియజేశారు.అహోబిలం శ్రీ కాశిరెడ్డి నాయన ఆశ్రమ కూల్చివేత గురించి కూడా పార్టీకి నివేదిక ఇచ్చామని తెలియజేశారు.తిరుపతిలో జరిగిన సంఘటన, సింహాచలంలో జరిగిన సంఘటనల గురించి మొదటగా స్పందించిన వ్యక్తి పవన్ కళ్యాణ్



ని, తిరుపతిలో జరిగిన సంఘటనలకు టీటీడీ బోర్డు చైర్మన్ ని భక్తులకు క్షమాపణలూ చెప్పమని డిమాండ్ చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ ని తెలియజేశారు. సింహాచలంలో జరిగిన సంఘటన తెలిసిన వెంటనే పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి అక్కడ గాయపడిన భక్తులను పరామర్శించి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జరిగిన సంఘటన గురించి కమిటీని ఏర్పాటు చేసి నివేదిక ఆలయ సిబ్బందికి తెలియచేయడం జరిగింది. మరి ఏ విధంగా కూటమి ప్రభుత్వము చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఎక్కడ సంఘటన జరిగినా వాడిని ఉపేక్షించకుండా భక్తుల మనోభావాలను కాపాడుతూ తీసుకున్న నిర్ణయాలను హర్షించాలి గాని, ఇవి ఏవి వైఎస్ఆర్సిపి నాయకులకు కనపడట్లేద అని ప్రశ్నించారు. కొద్ది రోజుల క్రితం లో కాశ్మీర్లో హిందువుల మీద ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది హిందువులను కాల్చి చంపితే ఏ ఒక్క వైసీపీ నాయకుడు బయటికి వచ్చి స్పందించినప్పుడు, ఈరోజు సనాతన ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు వైయస్సార్సీపీ నాయకులకు లేదని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాశ్మీర్లో జరిగినటువంటి సంఘటనలకు వ్యతిరేకంగా ఎవరైతే ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన కుటుంబాలకు శాంతి చేకూరాలని, ఉగ్రవాదుల చర్యలను వ్యతిరేకిస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు మద్దతుగా నిలబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్ గారని, మూడు రోజులు నిరసన కార్యక్రమాలను చేసింది జనసేన పార్టీ అని తెలియజేశారు. వైయస్సార్సీపీ పార్టీ లాగా, జగన్ మోహన్ రెడ్డి లాగ ముస్లిం, క్రిస్టియన్ సోదరుల ఓట్ల కోసము మత రాజకీయాలు చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు కాదని తెలియజేశారు. భవిష్యత్తులో ముస్లిం సోదరుల మీద కానీ, క్రిస్టియన్ సోదరుల మీద కానీ దాడులు జరిగిన బయటికి వచ్చి ధైర్యంగా మాట్లాడే వ్యక్తి పవన్ కళ్యాణ్ ని తెలియజేశారు.

# సెంట్రల్ వేర్ హౌస్ సందర్శించి రైతుల కష్టాలు తెలుసుకున్న ఎస్ డి పి ఐ నాయకులు.

-నంద్యాల సెంట్రల్ వేర్ హౌస్ లో రైతుల కష్టాలు వర్ణనాతితం.
-ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతుల కష్టాలు తీర్చాలి ఎస్ డి పి ఐ డిమాండ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**
నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ నంద్యాల చుట్టుపక్కల ప్రాంతాల నుండి రైతులు తమ పండించిన జొన్న పంటను తీసుకొచ్చి నంద్యాల సెంట్రల్ వేర్ హౌస్ లో దింపడానికి అష్ట కష్టాలు పడుతున్నారని కనీసం రైతులకు తాగునీరు మరియు భోజన సదుపాయం కూడా లేదని ముఖ్యంగా ఇద్దరు మంత్రులు ఉన్నా నంద్యాల జిల్లాలో రైతులు ఈ విధంగా కష్టాలు పడుతున్న తీర్చే నాధుడే లేరా అని ప్రశ్నించారు ప్రభుత్వ అధికారులు వెంటనే జోక్యం చేసుకోని రైతులకు నీరు మరియు భోజన సదుపాయాలు కల్పించాలని కోరారు. హమాలీలు తక్కువగా ఉండడంవల్ల అన్లోడింగ్ లేటుగా జరిగి నాలుగు రోజులు పడుతుందని ఏ



నిమిషంలో వర్షం పడి జొన్నలు తడిసిపోతాయని రైతులు చాలా బాధ పడుతున్నారు. కావున ప్రభుత్వం అధికారులు త్వరలో అన్లోడింగ్ చేయడానికి హమాలీలను కూడా ఉంచాలని రైతులకు అన్లోడింగ్ నాలుగు రోజులు పడడంతో రైతులు తీసుకొచ్చిన ట్రాక్టర్ల ల మరియు లారీల యొక్క బాడుగ పెరిగిపోవడం వలన రైతులు నష్టపోతున్నారని రైతులు పండించిన పంటలో సగం డబ్బులు ఈ బాడుగళ్ళకే సరిపోతుందని అందుకోసం రైతుల కష్టాలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కరీముల్లా మాట్లాడుతూ నంద్యాల లో ఖద్దరు చొక్కాల రాజకీయం ఎక్కువైందని ఎవరైతే రాజకీయ పలుకుబడి రాజకీయ నాయకుల వాహనాలను రాత్రికి రాత్రి ముందరకు పంపిస్తున్నారని ఆ వాహనాల అన్లోడింగ్ కూడా రాత్రికి రాత్రి కే చేసేస్తున్నారని రైతులు వాపోతున్నారని కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే ఇక్కడ అధికారులు జోక్యం చేసుకొని ఎవరు ముందు వస్తే వారు ముందుగా వెళ్ళే విధంగా కల్పించాలని ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు వెంటనే జోక్యం కలుగజేసుకుని రైతుల సమస్యలను తీర్చాలని దేశానికి రైతే వెన్నెముక రైతే రాజు అని పేరుకే కాకుండా ఆచరణలో కూడా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాం, నంద్యాల జిల్లా కార్యదర్శి కరీముల్లా నంద్యాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మజీద్ ఖాన్, అసెంబ్లీ నాయకులు అత్తర్ హుస్సేన్ , హుస్సేన్, ముజీబ్ , జమీర్ ఖాన్, పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలి.

### -నందమూరి తారక రామారావు ఆశయాన్ని నెరవేర్చాలి.-బొజ్జా దశరథరామిరెడ్డి

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 02:**
తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను, పంట కాలవలను తక్షణమే పూర్తి చేసి మరియు రుద్రవరం, చాగలమర్రి మండలలాలలోని చెరువులకు మరమ్మత్తులు చేపట్టి ఆయకట్టు సంరక్షించాలని మరియు ప్రజలకు త్రాగు నీరు అందించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.శుక్రవారం నంద్యాల జిల్లా రుద్రవరం మండల తహశీల్దారు కార్యాలయం దగ్గర తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను, పంట కాలువలను తక్షణమే చేపట్టాలని కోరుతూ తెలుగుగంగ ఆయకట్టు పరిరక్షణ సమితి ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..
రాయలసీమలో త్రాగు, సాగునీటి కోసం 80వ దశకంలో చేపట్టిన "కరువు బండ" ఉద్యమాన్ని గౌరవించి, ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు రాయలసీమకు త్రాగు, సాగు నీరు ఇస్తూ తెలుగుగంగ ప్రాజెక్టును ప్రారంభించారని గుర్తుచేస్తూ.. శ్రీశైలం వెనుక 'జలాలను (బ్యాక్ వాటర్) మద్రాసు త్రాగు నీటికి తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా అందజేయడంతో పాటు 29 టీఎంసీల కృష్ణా జలాలను కర్నూలు కడప జిల్లాలలో అనేక గ్రామాలకు త్రాగు నీరు, 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని కల్పించే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. పెన్నా జలాలను వినియోగించి నెల్లూరు జిల్లాలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టు, చిత్తూరు జిల్లాలో 0.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించాలన్న లక్ష్యం కూడా తెలుగుగంగ ప్రాజెక్టులో భాగంగానే చేపట్టారని తెలిపారు.
ఎన్టీఆర్ మానస పుత్రికగా పేర్కొంటున్న తెలుగంగ ప్రాజెక్టు నిర్మాణాలు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయనీ, తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించిన అనేక కీలకమైన నిర్మాణాలు చేపట్టడంలో, విధానాలను అమలు




చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.దీనితో రాయలసీమకు త్రాగు, సాగు నీరు పూర్తిస్థాయిలో అందించాలన్న ఎన్టీఆర్ ఆశయాం కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగుగంగ ప్రాజెక్టు కు సంబందించిన కీలక అంశాలైన
1.శ్రీశైలం రిజర్వాయర్ కనీసం నీటిమట్టం 854 అడుగులు నిర్వహించకపోవడం. 2.వెలుగోడు రిజర్వాయర్ నీటి నిలువలు సమర్ధవంతంగా వినియోగించుకొనడానికి చేపట్టవలసిన బైపాస్ కెనాల్ నిర్మాణం చేపట్టకపోవడం. (తెలుగుగంగ ప్రాజెక్టు డిజైన్ ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టులో వరద సమయంలో వెలుగోడు రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిలువ చేసుకున్న నీటిని వినియోగించుకోకుండా, శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగులు ఉన్నంతవరకు తెలుగుగంగ పంట కాలువలకు, బ్రహ్మసాగర్ కు కృష్ణా జలాలను బైపాస్ కెనాల్ ద్వారా చేపట్టాలి. ఈ నిర్మాణాలు పూర్తి కానందున నేటి వరకు వెలుగోడు రిజర్వాయర్ నిర్మాణం పూర్తి అయిందన్న రిపోర్టును జలవనరుల శాఖ ప్రభుత్వానికి అందజేయలేదు)
3.వెలుగోడు రిజర్వాయర్ నుండి బ్రహ్మసాగర్ కు కృష్ణా జలాలను చేర్చే మద్రాసు కాలువ నిర్మాణాలను పూర్తి సామర్ధ్యంతో చేపట్టకపోవడం, నిర్వహణ సక్రమంగా చేపట్టకపోవడం. 4.డిస్ట్రిబ్యూటరీస్, కాలువల, పంట కాలువల నిర్మాణాలు పూర్తి చేయకపోవడం మరియు నిర్వహణ కూడా సక్రమంగా చేపట్టకపోవడం.
5.కాలువల ద్వారా ఆయకట్టుకు పారవలసిన నీటిని మోటర్ల ద్వారా ఎత్తిపోసుకోవలసిన పరిస్తితి ఉండటంతో ప్రతి పంట కాలంలో ఎకరాకు 20 నుండి 30 వేల రూపాయల అదనపు ఖర్చు రైతులు చేయవలసి రావడం.
6.బ్రహ్మసాగర్ ద్వారా 1.60 లక్షల ఎకరాలకు ఆయకట్టుకు కడప జిల్లాలో నీరు అందవలసి ఉంటే 30 వేల ఎకరాల ఆయకట్టుకు కూడా నీరు లభించకపోవడం.
అదేవిధంగా రుద్రవరం మండలం, చాగలమర్రి మండలాలలో ఉన్న చెరువుల పరిస్థితి దమనీయంగా ఉందనీ ఈ చెరువుల కట్టలు బలహీనంగా ఉండడంతో, అధిక వర్షాలతో వరదలు సంభవిస్తే ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుందన్న మనోవేదనలో ఈ ప్రాంత ప్రజలు ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈ నేపధ్యంలో యన్.టి రామారావు గారి ఆశయాలను నెరవేర్చే దిశగా తెలుగుగంగ ప్రాజెక్టు నిర్మాణాలను, పంట కాలవలను తక్షణమే పూర్తి చెయ్యాలిని, చెరువుల మరమ్మత్తులు తక్షణమే చేపట్టి రాయలసీమ బాసటగా నిలవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ధర్నా అనంతరం రుద్రవరం మండల తహశీల్దారు మల్లిఖార్జునరావు కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా తహశీల్దారు స్పందిస్తూ తెలుగుగంగ ఆయకట్టు పరిరక్షణకై రైతులు ఇచ్చిన వినతిపత్రాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని అదేవిధంగా తెలుగుగంగ ప్రాజెక్టు అధికారులకు కూడా పంపిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వై.యన్.రెడ్డి, మాజీ జెడ్ పి టి సి రామగురివిరెడ్డి, పార్ధసారథి రెడ్డి,హరికృష్ణ, రామకృష్ణారెడ్డి, మహబూబ్ భాష, దేవానందరెడ్డి,పట్నం రాముడు, రవికుమార్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, తిమ్మారెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, వీరబ్రహ్మానందరెడ్డి, మహేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

# కమ్ముకున్న యుద్ధ మేఘాలు..

**లక్నో:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో పాకిస్తాన్‌కు కేవలం వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరప్రదేశ్ గంగా ఎక్స్‌ప్రెస్ హైవేపై ఫైటర్ జెట్‌లు విన్యాసాలు చేయడం చర్చాంశనీయంగా మారింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విన్యాసాలు చేస్తున్నయుద్ధ విమానాల్లో రాఫెల్, మిగ్-29, మిరాజ్ 2000 ఉన్నాయి. ఈ యుద్ధ విమానాల్ని రాత్రి వేళ్లల్లో ల్యాండ్ చేసేలా అందుబాటులోకి తెచ్చిన యూపీ షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై నిర్మించిన నైట్ ల్యాండింగ్ స్ట్రిప్‌పై విన్యాసాలు ప్రదర్శిస్తున్నాయి. 3.5 కిలోమీటర్ల పొడవు గల ఈ ఎయిర్‌స్ట్రిప్ రాత్రి సమయంలో ఫైటర్ జెట్‌లు ల్యాండింగ్‌లకు అనుకూలంగా ఉంటుంది. ఇది ఎయిర్ ఫోర్స్ జెట్లు 24 గంటలూ ఆపరేషన్లకు వీలు కల్పించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ఎక్స్‌ప్రెస్‌వేను ప్రత్యామ్నాయ రన్‌వేగా ఉపయోగించగల సామర్థ్యాన్ని అంచనా వేయడంలో సహాయపడుతుంది. దీంతో, ఉత్తరప్రదేశ్‌లో మొత్తం నాలుగు ఎక్స్‌ప్రెస్‌వే ల్యాండింగ్ స్ట్రిప్‌లు అందుబాటులో ఉండగా.. షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై ల్యాండింగ్ స్ట్రిప్ మాత్రమే రాత్రివేళల్లో ఫైటర్ జెట్‌లను ల్యాండ్ చేసుకోవచ్చు. ఈ ఆధునిక ఎయిర్‌స్ట్రిప్ ఎక్స్‌ప్రెస్‌వేపై నిర్మించబడిన భారత్‌లో తొలి రన్‌వేగా నిలిచింది. ఇది రాత్రింబవళ్ళూ మిలిటరీ ఆపరేషన్లకు అనుకూలంగా రూపొందించింది. భద్రతను నిర్ధారించేందుకు రన్‌వే ఇరుప్రక్కల 250 సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు.



గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఎయిర్‌స్ట్రిప్‌పై ల్యాండింగ్ చేసే ఇండియన్ ఎయిర్స్ యుద్ధ విమానాల ప్రత్యేకతలు

రాఫెల్: ఆధునిక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్, లాంగ్-రేంజ్ మీటియర్ క్షిపణులతో నిండి ఉంది. పరిస్థితులు ఎలా ఉన్నా సరే 100 కిలో మీటర్ల నుంచి 150 కిలోమీటర్ల శత్రు స్థావరాల్ని నేలమట్టం చేయడంలో దిట్ట

ఎస్‌యు-30 ఎంకేఐ: ఇండియా-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ట్విన్-సీటర్ యుద్ధవిమానం. ఈ ఎస్‌యూ-30 ఎంకేఐ దూరంలో ఉన్న లక్ష్యాల్ని దాడులు చేయగలిగే సామర్థ్యంతో పాటు బ్రహ్మోస్ వంటి క్షిపణులను మోసుకెళ్లగలదు.

మిరాజ్ 2000: ఫ్రెంచ్ మూలాలున్న, హై-స్పీడ్ డీప్ స్ట్రైక్ మిషన్స్‌కు అనువైన యుద్ధవిమానం, ఇది అణ్వాయుధ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఫిబ్రవరి 2019లో జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత వైమానిక దళానికి చెందిన 12 మిరాజ్-2000 యుద్ధ విమానాలను వినియోగించింది.

మిగ్-29: వేగం, ఎత్తు పరంగా అత్యుత్తమ ప్రదర్శనతో పాటు రాడార్‌ల కళ్లుగప్పి శుత్రు స్థావరాల్ని నాశనం చేస్తుంది.

ఉత్తర ప్రదేశ్ లోని సహారన్‌పూర్ వద్ద యుద్ధ విమానాల విన్యాసాలు

జాగ్వార్: గ్రౌండ్ అటాక్, యాంటీ-షిప్ మిషన్ల కోసం రూపొందించబడిన ప్రిసిషన్ స్ట్రైక్ ఎయిర్‌క్రాఫ్ట్. దీని ప్రత్యేకతలు.. శత్రు నౌకలను గుర్తించడం, లక్ష్యంగా చేసుకోవడం, నాశనం చేస్తుంది. ఈ యాంటీ-షిప్ మిషన్లు సాధారణంగా విమానాలు, జలాంతర్గాములు, ఉపరితల నౌకలు లేదా నావికా ముప్పు నుంచి తప్పించుకునేందుకు ఉపయోగిస్తారు.

సి-130 జె సూపర్ హెర్కులిస్: హెవీ ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్, స్పెషల్ ఫోర్స్ మిషన్లు, విపత్తు సహాయం, రక్షణ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తుంది.

ఏఎన్-32: ఎత్తైన ప్రాంతాల్లో సైనికులు, సరఫరాలు తరలించేందుకు అనుకూలమైన ట్రాన్స్‌పోర్ట్ విమానం.

ఎంఐ-17 వి5 హెలికాప్టర్: సెర్చ్ అండ్ రిస్క్యూ, మెడికల్ ఎవాక్యుయేషన్, మానవతా సహాయం వంటి బహుళ పనుల కోసం ఉపయోగించే హెలికాప్టర్.

# సోనియా, రాహుల్‌కు కోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఈడీ దాఖలు చేసిన కేసులో వీరిద్దరికీ కోర్టు ఈ నోటీసులు పంపింది. ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుకు రిప్లై ఇవ్వాలని వారిద్దరికి కోర్టు జారీ చేసిన నోటీసుల్లో స్పష్టం చేసింది. ఈ కేసు తదుపరి విచారణ మే 7వ తేదీకి వాయిదా వేసింది. అయితే ఈడీ ఇటీవల దాఖలు చేసిన ఛార్జిషీట్ విచారణ సమయంలో ప్రతివాదుల వాదనలు వింటామని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే స్పష్టం చేశారు. కొత్త చట్ట నిబంధనల ప్రకారం నేషనల్ హెరాల్డ్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో నిందితులను విచారించకుండా ఛార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని.. ఈ నేపథ్యంలో విచారణకు హాజరయ్యేలా వారికి నోటీసులు ఇవ్వాలని ఈడీ ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. గతవారం ఈ కేసును విచారించిన న్యాయస్థానం ఈడీ సమర్పించిన ఛార్జిషీట్‌లో సరైన పత్రాలు లేని కారణంగా రాహుల్, సోనియా గాంధీలకు నోటీసులు ఇచ్చేందుకు నిరాకరించింది. తాజాగా దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ చర్యలు తీసుకుంది. బిజెపి నేత సుబ్రమణ్య స్వామి జూన్ 2014లో దాఖలు చేసిన ప్రైవేట్ క్రిమినల్ ఫిర్యాదును మేజిస్ట్రేట్ కోర్టు స్వీకరించింది. ఆ తర్వాత ఈ కేసులో 2021లో ఈడీ దర్యాప్తు అధికారికంగా ప్రారంభమైన సంగతి తెలిసిందే.

# శశి థరూర్ నా పక్కన ఉన్నారు.. వారికి నిద్రలేని రాత్రులే

**తిరువనంతపురం:** కేరళ ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విజింజం అంతర్జాతీయ ఓడరేవును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. ఓడరేవును ఆయన జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పై ప్రధాని మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఇవాళ శశి థరూర్ ఇక్కడ కూర్చున్నారు. ఈ వేదికపై ఆయన ఉండటం కొందరికి నచ్చదు. కొందరికి ఇది నిద్రలేని రాత్రులను మిగులుస్తుంది. ఈ సందేశం ఎక్కడికి వెళ్లాలో అక్కడికి చేరుకుంటుంది" అంటూ మోదీ చురకలు అంటించారు. కేరళ సీఎం విజయన్ సమక్షంలోనే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. గురువారం రాత్రి కేరళ చేరుకున్న ప్రధానిని.. శశి థరూర్ స్వయంగా వెళ్లి స్వాగతించిన సంగతి తెలిసిందే. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారాయి. "ఢిల్లీ ఎయిర్‌పోర్టులో విమానాల ఆలస్యం ఉన్నప్పటికీ.. సమయానికి తిరువనంతపురం చేరుకోగలిగా.. నా నియోజకవర్గానికి వచ్చిన మోదీని సాదరంగా స్వాగతించా" అంటూ శశి థరూర్ ట్వీట్ కూడా చేశారు. శశిథరూర్ గత కొన్ని నెలలుగా తన సొంత పార్టీపై అసంతృప్తిగా ఉన్న తెలిసిందే. ఇటీవల ఓ కేంద్ర మంత్రితో ఆయన సెల్ఫీ దిగడంతో థరూర్ పార్టీ మారతారనే ప్రచారం జరిగింది. భారత విదేశాంగ విధానాన్ని ప్రశంసిస్తూ కూడా ఆయన ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంతో



ఇవాళ ఆయన ప్రధాని మోదీతో వేదిక పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. కాగా, భారత సముద్ర వాణిజ్య చరిత్రలో కొత్త చరిత్రను లిఖించిన విజింజం అంతర్జాతీయ ఓడరేవు.. సముద్ర రవాణాకు కీలకమైన కేంద్రంగా మారనుంది. దేశంలో మొట్టమొదటి సెమీ ఆటోమేటెడ్ ఓడరేవు అయిన విజింజం ఓడరేవు ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాంకేతికంగా అధునాతనమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ ఓడరేవులలో ఒకటిగా నిలిచింది.

# ఎక్స్‌ప్రెస్‌వేపై యుద్ధ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ డ్రిల్

షాజహాన్‌పూర్: భారత వాయిసేన యుద్ధ విమానాలు అత్యవసర పరిస్థితుల్లో ల్యాండింగ్, టేకాఫ్ తీసుకునేందుకు అవసరమైన డ్రిల్స్ శుక్రవారంనాడిక్కడ ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌పై ఉన్న దాదాపు 3.5 కిలోమీటర్ల స్ట్రిప్‌పై ఈ డ్రిల్స్ చేపట్టారు. దేశ రక్షణ సన్నద్ధతల్లో భాగంగా ఇదొక మైలురాయిగా చెప్పవచ్చు. యుద్ధవిమానాలు పగటి వేళలలోనే కాకుండా, రాత్రి వేళ్లల్లోనూ ఇక్కడ దిగేందుకు వీలుగా షాజహాన్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. ఇంతవరకూ, ఇదేతరహా అత్యవసర ల్యాండింగ్ డ్రిల్స్‌ను లక్నో-ఆగ్రా, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేలలో నిర్వహించారు. అయితే పగటి వేళల్లోనే ఈ ఆపరేషన్లు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల వేళ షజహాన్‌పూర్‌లోని గంగాపూర్ ఎక్స్‌ప్రెస్‌వేపే వాయిసేన యుద్ధవిమానాల డ్రిల్స్ చేపట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రా-లక్నో, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వే, బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ తర్వాత యుద్ధ విమానాలు దిగేలా నిర్మించిన నాలుగో ఎక్స్‌ప్రెస్‌వే షాజహాన్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌వే కావడం విశేషం. రాఫెల్, ఎస్‌యూ-30 ఎంకేఐ, మిరేజ్ 2000, మిగ్-29, జాగ్వార్, సి-130జే సూపర్ హెర్క్యులెస్, ఏఎన్-32, ఎఐ-17 %ఎ%5 హెలికాప్టర్ తదిరర ఐఏఏ విమానాలు ఈ డ్రిల్స్‌లో పాల్గొంటున్నాయి



## పాక్ ప్రధాని యూట్యూబ్ ఛానల్ బ్యాన్



జమ్మూ - కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పర్యాటకులను బలిగొన్న ఘోరమైన ఉగ్రవాద దాడిపై కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య పాకిస్తాన్ ప్రధాన మంత్రి 'షెహబాజ్ షరీఫ్' యూట్యూబ్ ఛానెల్‌ను శుక్రవారం భారతదేశంలో బ్లాక్ చేశారు. కొన్ని రోజుల క్రితం భారత ప్రభుత్వం 16 పాకిస్తానీ యూట్యూబ్ ఛానెల్‌లను నిషేధించిన తర్వాత ఈ ఖాతాలను బ్లాక్ చేశారు. వీటిలో డాన్ న్యూస్, సమా టీవీ, ఏఆర్‌వై న్యూస్ వంటి ప్రముఖ మీడియా సంస్థలు ఉన్నాయి. రెచ్చగొట్టే.. మతపరంగా సున్నితమైన కంటెంట్, తప్పుదారి పట్టించే కథనాలు మాత్రమే కాకుండా భారతదేశానికి వ్యతిరేకంగా తప్పుడు సమాచారం ప్రసారం చేసినందుకు ఈ ఛానెల్‌లను నిషేధించారు. 'షెహబాజ్ షరీఫ్' యూట్యూబ్ ఛానెల్‌ను బ్లాక్ చేయడంతో పాటు.. గాయకుడు అతిఫ్ అస్లాం, క్రికెటర్లు షాహిద్ అఫ్రిది, బాబర్ ఆజం, నటుడు ఫవాద్ ఖాన్, హనియా అమీర్, మహిరా ఖాన్‌లతో సహా అనేక మంది పాకిస్తాన్ ప్రముఖుల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలు కూడా సస్పెండ్ చేశారు. పహల్గామ్‌లో ఉగ్రవాద దాడి జరిగిన తరువాత.. భారత ప్రభుత్వం సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడం మాత్రమే కాకుండా, అటారీ-వాఘా సరిహద్దును కూడా పూర్తిగా మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్ గగనం తలంలో పాక్ విమాన ప్రయాణాలపై నిషేధం విధించింది.

## సిక్కు ఆర్మీ సైనికులకు రెచ్చగొట్టేలా..



**న్యూఢిల్లీ:** ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి వివాదస్పద వీడియో సందేశం ఇచ్చాడు. భారత సైన్యంలోని సిక్కు జవాన్లను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్‌తో భారత్ యుద్ధం చేస్తే సిక్కు సైనికులు పోరాడవద్దని విజ్ఞప్తి చేశాడు. సిక్కులకు, ఖలిస్థాన్‌కు పాకిస్థాన్ 'స్నేహపూర్వక' దేశమని పేర్కొన్నాడు. 'భారతదేశం పాకిస్థాన్‌పై దాడి చేస్తే, అది భారతదేశానికి, ప్రధాని మోదీకి చివరి యుద్ధం అవుతుంది. భారతదేశం వైపు ఉన్న పంజాబీలు పాకిస్థాన్ సైన్యానికి లంగర్‌గా పనిచేస్తారు' అని ఆ వీడియోలో అన్నాడు. కాగా, సిక్కు సైనికులకు పాకిస్థాన్ శత్రువు కాదని పన్నూన్ తెలిపాడు. పంజాబ్‌ను విముక్తి చేసిన తర్వాత పొరుగుదేశం అవుతుందని చెప్పాడు. 'ఇప్పుడు నరేంద్ర మోదీ యుద్ధానికి నో చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. పాకిస్థాన్‌తో పోరాడకండి. పాకిస్థాన్ మీ శత్రువు కాదు. సిక్కు ప్రజలకు, ఖలిస్థాన్‌కు పాకిస్థాన్ స్నేహపూర్వక దేశంగా ఉంటుంది. మనం పంజాబ్‌ను విముక్తి చేసిన తర్వాత, పాకిస్థాన్ మన పొరుగు దేశం అవుతుంది' అని అన్నాడు. పహల్గామ్‌లో హిందువుల ఊచకోత వెనుక మోదీ ప్రభుత్వం ఉందని పన్నూన్ ఆరోపించాడు.

## ప్రపంచానికి ఇదే సందేశం ఇచ్చాం




ఢిల్లీ : దేశ భద్రత విషయంలో మొత్తం విపక్షం కేంద్రానికి మద్దతుగా నిలుస్తుందన్నారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ప్రపంచానికి కూడా ఇదే సందేశం ఇచ్చామన్నారాయన. ఈరోజు(శుక్రవారం) జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో మల్లికార్జున ఖర్గే మాట్లాడారు. ' పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిగా ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన వ్యూహం కనిపించలేదు. రాహుల్ గాంధీ కాన్పూర్ లో చనిపోయిన శుభం ద్వివేదీ కుటుంబాన్ని కలిశారు. చనిపోయిన వారికి 'అమరుల' హోదా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశ భద్రత విషయంలో మొత్తం విపక్షం కేంద్రానికి మద్దతుగా నిలుస్తుంది. ప్రపంచానికి ఇదే సందేశం ఇచ్చాం. మోదీ ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన నిర్వహించాలని నిర్ణయించింది. ఇది రాహుల్ గాంధీ దీర్ఘకాలిక ఉద్యమ ఫలితమే. ఆయన "భారత్ జోడో న్యాయ యాత్ర" ద్వారా దీనిని ప్రధాన అజెండాగా మార్చారు. తెలంగాణ, కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటికే కుల సర్వే పూర్తి చేశాయి. 50% రిజర్వేషన్ సీలింగ్ ఎత్తివేయాలి. గణన నుండి వచ్చిన సమాచారాన్ని ప్రభుత్వం మంచి పాలన కోసం ఉపయోగించాలి. కులగణన కచ్చితంగా జరగాలి. ఫలితాలను అమలు చేయాలి. పాలసీలు, చట్టాలు దానికి అనుగుణంగా ఉండాలి. 2021 సాధారణ జనగణన కూడా జరగలేదు. ఇప్పటికీ 2011 డేటానే ఉపయోగిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ యొక్క రిజర్వేషన్ వ్యతిరేక దృక్పథమే ఈ ఆలస్యం వెనుక కారణం' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## రెండు నెలలు ఆహారం నిల్వ చేసుకోండి



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఇండియా-పాక్ మధ్య ఉద్రికతలు పెరుగుతున్న నేపథ్యంలో ముందుజాగ్రత్తగా ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవాల్సిందిగా పౌరులను పాక్ ఆక్రమిత కశ్మీర్ కోరినట్టు మీడియా వర్గాలు తెలిపాయి. లోకల్ అసెంబ్లీని ఉద్దేశించి పీఓకే ప్రధానమంత్రి చౌదరి అన్వర్ అల్ హక్ ప్రసంగిస్తూ, ఎల్ఓసీ వెంబడి 13 నియోజకవర్గాల్లో రెండు నెలల పాటు ఆహార పదార్థాలు నిల్వ చేసుకోవాలని పీఓకేలోని ప్రజలకు ఆదేశాలిచ్చినట్టు సమాచారం. ఆహార పదార్థాలు, మెడిసన్లు, ఇతర కనీస అవసరాల సరఫరాకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రూ.100 కోట్ల అత్వసర నిధిని పీఓకే ప్రభుత్వం ఏర్పాటు చేసినట్టు హక్‌ను ఉటంకిస్తూ అరబ్ న్యూస్ ఒక కథనంలో పేర్కొంది. కాగా, పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ బుధవారంనాడు గిల్గిట్, స్కర్దు సహా పీఓకేలోని ప్రాంతాలకు రాకపోకలు సాగించే అన్ని విమానాలను భద్రతా కారణాల రీత్యా రద్దు చేసినట్టు మీడియా కథనాలు వెలువడ్డాయి. కరాచీ, లాహోర్ నుంచి స్కర్దుకు వెళ్లే రెండు విమానాలు, ఇస్లామాబాద్ నుంచి స్కర్దు వెళ్లే రెండు విమానాలు, ఇస్లామాబాద్ నుంచి గిల్గిట్ వెళ్లే నాలుగు విమానాలు రద్దయినట్టు ఉర్దూ డెయిలీ జంగ్ తెలిపింది.

# రైజర్స్ కథ ముగిసినట్టే

## ఏడో ఓటమితో ప్లేఆఫ్స్ సంక్లిష్టం -38 రన్స్ తేడాతో గుజరాత్ విజయం
## గిల్, బట్లర్ హాఫ్‌సెంచరీలు -పోరాడిన అభిషేక్





అహ్మదాబాద్: ప్లేఆఫ్స్ బెర్త్‌పై ఆశలను పెట్టుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు గట్టి ఝలక్ తగిలింది. మిగిలిన ఐదు మ్యాచ్‌లను కచ్చితంగా గెలవాల్సిన వేళ.. శుక్రవారం గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో చిత్తయ్యింది. దీంతో ఏడు ఓటుముల కారణంగా ఆరు పాయింట్లతో ఉన్న కమిన్స్ సేన సాంకేతికంగా రేసులో ఉన్నా.. నాకౌట్ చేరడం దాదాపు అసాధ్యమే. అటు సొంతగడ్డపై ఆల్‌రౌండ్‌షో కనబర్చిన గిల్ బృందం 14 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకింది. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 224 పరుగులు చేసింది. గిల్ (38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 76), బట్లర్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 64), సుదర్శన్ (23 బంతుల్లో 9 ఫోర్లతో 48) రాణించారు. ఉనాద్కట్‌కు మూడు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో సన్‌రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 186 పరుగులు చేసి ఓడింది. అభిషేక్ (41 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 74), క్లాసెన్ (23) మాత్రమే ఆకట్టుకున్నారు. ప్రసిద్ధ్, సిరాజ్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ప్రసిద్ధ్ నిలిచాడు.

%అభిషేక్ ఒక్కడే..: భారీ ఛేదనలో రైజర్స్ స్థాయికి తగ్గట్టుగా ఆడలేకపోయింది. ఓపెనర్ అభిషేక్ మినహా మరే బ్యాటర్ ఆకట్టుకోలేదు. పేసర్ ప్రసిద్ధ్ షార్ట్ పిచ్ బంతులతో ఇబ్బందిపెట్టగా, స్పిన్నర్ రషీద్ మాత్రం ధారాళంగా పరుగులిచ్చుకున్నాడు. అభిషేక్ మెరుపులకు తొలి నాలుగు ఓవర్లలో జట్టు 45 పరుగులతో మెరుగ్గానే కనిపించింది. కానీ ఆ తర్వాత టైటాన్స్ బౌలర్లు కట్టడి చేయడంతో పవర్‌ప్లేలో 57 పరుగులకే పరిమితమైంది. అటు మరో ఓపెనర్ హెడ్ (20) ఐదో ఓవర్‌లో రషీద్ అద్భుత క్యాచ్‌తో వెనుదిరిగాడు. కాసేపటికే ఇషాన్ (13)ను పేసర్ కొట్జీ అవుట్ చేయగా మధ్య ఓవర్లలో రైజర్స్ మరింతగా ఇబ్బందిపడింది. అభిషేక్‌కు జతగా క్లాసెన్ క్రీజులో ఉన్నా పరుగులు రావడం కష్టమైంది. అభిషేక్ 28 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేశాడు. అటు చేయాల్సిన రన్‌రేట్ పెరుగుతుండడంతో భారీ షాట్‌కు వెళ్లిన అభిషేక్.. సిరాజ్ సూపర్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఆ వెంటనే క్లాసెన్‌ను ప్రసిద్ధ్ అవుట్ చేయడంతో రైజర్స్ ఆశలు వదులుకుంది. దీనికి తోడు 17వ ఓవర్‌లో అనికేత్ (3), కమిందు (0)లను సిరాజ్ వరుస బంతుల్లో వెనక్కిపంపాడు. ఆఖర్లో నితీశ్ (21 నాటౌట్), కమిన్స్ (19 నాటౌట్) మెరుపులు ఓటమి అంతరాన్ని తగ్గించాయి.

చెలరేగిన టాపార్డర్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు ఎప్పటిలాగే టాపార్డర్ నుంచి సహకారం లభించింది. ఓపెనర్ గిల్ సిక్సర్‌తో తొలి ఓవర్‌లోనే 11 పరుగులు సాధించిన టైటాన్స్.. మూడో ఓవర్‌లో సుదర్శన్ ఐదు ఫోర్లతో 20 పరుగులు అందుకుంది. అనంతరం గిల్ 4,4,6తో కమిన్స్ 17 రన్స్ సమర్పించుకున్నాడు. హర్షల్ ఓవర్‌లోనూ సుదర్శన్ నాలుగు ఫోర్లతో 18 రన్స్ రాబట్టాడు. దీంతో గుజరాత్ జట్టు పవర్‌ప్లేలో 82 పరుగులతో తమ అత్యధిక స్కోరును పూర్తి చేసింది. అనంతరం జోరు మీదున్న సుదర్శన్‌ను స్పిన్నర్ జీషన్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 87 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అటు గిల్ మాత్రం షమి ఓవర్‌లో 4,4తో 25 బంతుల్లోనే హ్యాట్రిక్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అయితే 13వ ఓవర్‌లో తను రనౌట్ కావడంతో రెండో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. 17వ ఓవర్‌లో 6,4తో బట్లర్ 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. తర్వాతి ఓవర్‌లోనే స్కోరు 200 దాటినా, ఆఖరి రెండు ఓవర్లలో టైటాన్స్ తడబడి బట్లర్, సుందర్, తెవాటియా (6), రషీద్ (0)ల వికెట్లను కోల్పోయింది. అయినా ఈ 12 బంతుల్లో 21 పరుగులతో ఫర్వాలేదనిపించింది.



# సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకోవాలి

## భారత మాజీ క్రికెటర్, మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి



గుజరాత్ టైటన్స్ స్టార్ సాయి సుదర్శన్ ఐపీఎల్ 2025లో బ్యాట్‌తో అద్భుత ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంటున్న నేపథ్యంలో, భారత మాజీ క్రికెటర్ మరియు మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రి ఆయనను ఇంగ్లాండ్ పర్యటనకు భారత జట్టులో ఎంపిక చేయాలని సూచించారు. సాయి సుదర్శన్ మొదటినుండి ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటూ వస్తున్నాడు. ఇండియా 'ఎ' తరఫున పలు టూర్‌లలో ప్రదర్శన చూపించిన ఈ ఎడమచేతి బ్యాట్స్‌మన్, 2024-25 బార్డర్-గావాస్కర్ సిరీస్ తొలి టెస్ట్‌కి శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఎంపిక అవుతాడని ఊహించబడినప్పటికీ, ఆ సమయానికి సెలక్టర్లు దేవ్‌దత్ పడిక్కల్‌ను ఎంపిక చేశారు.ప్రస్తుతం 23 ఏళ్ల సాయి, గుజరాత్ టైటన్స్ తరఫున ఐపీఎల్ 2025లో 9 మ్యాచ్‌లలో 456 పరుగులు చేశాడు. అంతేకాకుండా, ఇంగ్లాండ్‌లో సరీ తరఫున కౌంటీ క్రికెట్‌లో కూడా అనుభవం సంపాదించాడు. సరీ తరఫున 5 మ్యాచ్‌ల్లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో మొత్తం 281 పరుగులు చేశాడు. ఈ అనుభవం ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు అతన్ని మంచి అభ్యర్థిగా నిలబెడుతోంది.రవి శాస్త్రి ఐసీసీ రివ్యూలో మాట్లాడుతూ, "ఈ యువకుడిని నేను అన్ని ఫార్మాట్లలో చూడగలగాలని ఆశిస్తున్నాను. అతడి టెక్నిక్, ఎడమచేతి ఆటగాడిగా ఇంగ్లాండ్‌లో అతడి అనుభవం ఇవన్నీ చూస్తుంటే అతను నా జాబితాలో అగ్రస్థానంలో ఉంటాడు," అన్నారు.2025-27 వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో భాగంగా జూన్ నుంచి ఆగస్ట్ వరకు జరగనున్న ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ ఐదు టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. రవి శాస్త్రి, భారత జట్టులో ఎడమచేతి పేసర్ అవసరం ఉందని కూడా అభిప్రాయపడ్డారు. కెంట్ తరఫున కౌంటీ క్రికెట్ ఆడిన అర్షదీప్ సింగ్‌ను ఈ నేపథ్యంలో మంచి ఎంపికగా పరిగణించారు."నాకు ఒక ఎడమచేతి పేసర్ అవసరమవుతుంది. ఎవరైనా సరే, మంచి ఫార్మ్‌లో ఉన్న ఎడమచేతి బౌలర్‌ను జట్టులోకి తీసుకురావాలి. అర్షదీప్‌ను 'వైట్ బాల్ స్పెషలిస్ట్' అనే నిర్ణయం నాకిష్టం లేదు," అని శాస్త్రి వ్యాఖ్యానించారు. ఖలీల్ అహ్మద్ కూడా బాగా బౌలింగ్ చేస్తున్నాడని చెప్పారు. ఇంగ్లాండ్‌లో భారత్ చివరిసారి టెస్ట్ సిరీస్‌ను 2007లో ద్రావిడ్ నేతృత్వంలో గెలిచింది. ఇటీవల జరిగిన ఇంగ్లాండ్ పర్యటన 2-2తో ముగిసింది.



# మళ్ళీ క్రికెట్ లో అడుగుపెట్టనున్న కపిల్ దేవ్!!

భారత క్రికెట్‌కు మరోసారి గర్వకారణమైన ఘట్టం ఎదురైంది. ఈసారి కొత్త రూపంలో 1983 ప్రపంచకప్ విజేత కెప్టెన్ కపిల్ దేవ్ తిరిగి క్రికెట్ ప్రపంచంలోకి అడుగుపెట్టనున్నారు. ఆయన రాబోయే %u%20 ముంబై లీగ్ 2025 సీజన్ కోసం సోబో ముంబై ఫాల్కన్స్ జట్టుకు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమితులయ్యారు. టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని వారాల ముందే ఈ ప్రకటన అధికారికంగా వెలువడింది. ప్రపంచ క్రికెట్‌లో గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకరిగా పేరు పొందిన కపిల్ దేవ్, ఇప్పుడు తన అనుభవాన్ని, ప్రభావాన్ని ముంబై క్రికెట్‌కు అందించబోతున్నారు.ఈ సందర్భంగా కపిల్ దేవ్ మాట్లాడుతూ, "సోబో ముంబై ఫాల్కన్స్ తమ తొలి ప్రయాణాన్ని ప్రారంభించినప్పుడు వారితో కలిసి ఉండటం నాకు గౌరవంగా ఉంది" అంటూ భావోద్వేగంగా స్పందించారు. సోబో ముంబై ఫాల్కన్స్ యజమాని అమీత్ హెచ్ గధోక్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ, కపిల్ దేవ్ జట్టులో చేరటం వల్ల వారి జట్టుకు గొప్ప ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. "అతని అద్భుతమైన వారసత్వం, అపారమైన అనుభవం జట్టుకు మార్గనిర్దేశక శక్తిగా మారుతాయి" అని పేర్కొన్నారు.  20 ముంబై లీగ్ మూడవ ఎడిషన్ ఈ నెల మే 26 నుంచి ప్రారంభమై జూన్ 8 వరకు ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే స్టేడియంలో జరగనుంది. ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు మొత్తం 20 మ్యాచ్‌లలో తలపడనున్నాయి. ఇప్పటికే రోహిత్ శర్మను ఈ లీగ్‌కు బ్రాండ్ ఫేస్‌గా ఎంపిక చేయగా, సూర్యకుమార్ యాదవ్, అజింక్య రహానే, శార్దూల్ ఠాకూర్, శివం దుబే, పృథ్వీ షా వంటి భారత క్రికెట్ స్టార్ ప్లేయర్లు లీగ్‌ను మరింత రంజకంగా మార్చనున్నారు.ఈ టోర్నమెంట్ మొత్తం జియో హాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారమవుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులందరికీ ఇది ఒక క్రికెట్ పండుగగా మారనుంది. కపిల్ దేవ్ లాంటి దిగ్గజం మళ్లీ క్రికెట్‌కు దగ్గరయ్యారు అనడం సంతోషకరం. ఇది యువ క్రికెటర్లకు ప్రేరణగా నిలిచే అవకాశముంది.

# గర్ల్ ఫ్రెండ్‌ను పరిచయం చేసిన ధావన్



భారత మాజీ విధ్వంసక ఓపెనర్ శిఖర్ ధావన్ తన ప్రేయసిని లోకానికి పరిచయం చేశాడు. ఐర్లాండ్ కు చెందిన సోఫీ షైన్ తన గర్ల్ ఫ్రెండ్ అని తాజాగా ఒక పోస్టులో ఆమెతో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేశాడు. దాని కింద మైలవ్ అని రాశాడు. దీంతో వీరిద్దరి మధ్య ఉన్న ఊహాగానాలకు చెక్ పడింది. గత చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా సోఫీతో కలిసి ధావన్ చమక్కుమన్నాడు. దీంతో ఆమె ఒక్క సారిగా టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఆమె ఎవరా..? అని చాలామంది సెర్చ్ చేశారు. ఐర్లాండ్ కు చెందిన వ్యక్తి అని అప్పట్లోనే చాలామంది కనిపెట్టేశారు. అయితే దీనిపై ఇప్పటివరకు ధావన్ ఎలాంటి సమాధానం చెప్పలేదు. ఇటీవల జరిగిన ఒక ఇంటర్వ్యూలో కూడా ఇదే విషయంపై ఒక ప్రశ్న ఎదురుకాగా, తెలివిగా ఆన్సర్ చెప్పిన ధావన్ సోఫీ గురించి వెల్లడించలేదు. తన రూంలో ఉన్న అత్యంత అందమైన వ్యక్తి తన గర్ల్ ఫ్రెండేనని చెప్పాడు. అయితే ఆమె పేరును వెల్లడించలేదు. అయితే తాజాగా తన గర్ల్ ఫ్రెండ్ గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ప్రపంచానికి చాటేలా చేశాడు. గత చాంపియన్స్ ట్రోఫీకి ఐసీసీ తరఫున అంబాసిడర్ గా నియామకమైన ధావన్.. దుబాయ్ లో ఉన్న భారత జట్టును కలుసుకునేందుకు వచ్చాడు. అప్పట్లో సోఫీ తళుక్కుమనగా, మిస్టరీ వుమెన్ అని ఆమె గురించి చాలా చర్చ జరిగింది. అప్పటి నుంచి దీనిపై ధావన్ సైలెంట్ గానే ఉన్నాడు. అయితే తాజాగా సోషల్ మీడియాలో పోస్టుతో దీనిపై ధావన్ క్లారిటీ ఇచ్చాడు. దీనిపై అటు సోఫీతోపాటు ఇటు క్రికెటర్ యజ్వేంద్ర చాహల్ కూడా లైకిచ్చాడు. ఇక సోఫీ షైన్ కు ఇన్‌స్టాగ్రామ్‌లో 134%ఖ% ఫాలోవర్లు ఉండగా, లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం ఆమె 2018 నుండి నార్తర్న్ ట్రస్ట్ కార్పొరేషన్‌లో పని చేస్తోంది. ప్రస్తుతం ప్రొడక్ట్ కన్సల్టేషన్‌లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తోంది. ఆమె ఐర్లాండ్‌లోని లిమెరిక్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి మార్కెటింగ్ అండ్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీని పూర్తి చేసింది.



# షూటర్ ముఖేష్‌కు స్వర్ణం

జాతీయ షూటింగ్ చాంపియన్‌షిపలో గుంటూరు యువ షూటర్ నేలవల్లి ముఖేష్ పసిడి పతకం కొల్లగొట్టాడు. శుక్రవారం భోపాల్‌లో జరిగిన ఈ పోటీల్లోని 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో ముఖేష్ 600కు గానూ 586 పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. సమీర్ (హరియాణా) రజతం, సాహిల్ చౌధురి (మధ్యప్రదేశ్) కాంస్య పతకాలు దక్కించుకున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక






## పద్మనాభస్వామి ఆలయం చుట్టూ జటాధర

టాలీవుడ్ స్టార్ హీరో సుధీర్ బాబు నటిస్తున్న పాథలాజికల్, నేచురల్ థ్రిల్లర్ మూవీ 'జటాధర'. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రైన్ అంజలి, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జీ స్టూడియో సమర్పణలో కె.ఆర్.బన్సాల్, ప్రేరణ అరోరా సంయుక్తంగా మూవీని నిర్మిస్తున్నారు. అనంత పద్మనాభ స్వామి ఆలయం కథాంశంతో మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో.. బాలీవుడ్ బ్యూటీ- సోనాక్షి సిన్హా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుంది. ఈ మూవీలో పవర్ ఫుల్ రోల్‌లో ఆమె కనిపించబోతున్నట్లు ఆమె లుక్ చూస్తే తెలుస్తోంది. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి తాజాగా ఓ వార్త వైరల్ అవుతుంది.. ఇక ఈ సినిమాలో విలన్ గా రోహిత్ పాఠక్ నటిస్తున్నాడు. 'ఖాకీ', 'సీటీ-మార్','సీతా రామం', 'వీర సింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' వంటి హిట్ సినిమాల్లో తన విలనిజంతో ఆకట్టుకుని తెలుగులో బాగా పాపులర్ అయ్యాడు. ప్రస్తుతం ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్' సినిమాలో కూడా ఓ విలన్ గా నటిస్తున్నాడు. అయితే తాజా సమాచారం ప్రకారం 'జటాధర' లో రోహిత్ కి భార్య పాత్రలో మహేష్ బాబు మరదలు శిల్పా శిరోద్కర్ కనిపించనుందట. ఈమె రోల్ కూడా చాలా పవర్ఫుల్‌గా ఉంటుందని సమాచారం. త్వరలోనే ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ను కూడా వదిలే అవకాశం ఉంది.

## బాకాసుర రెస్టారెంట్ పోస్టర్ విడుదల




కొన్ని రోజులుగా కమెడియన్ ప్రవీణ్ రెస్టారంట్‌ను ప్రారంభించనున్నారనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. అయితే ఇదంతా ఓ సినిమా కోసమేనని క్లారిటీ వచ్చేసింది. ఆయన ఏ బిజినెస్ ప్రారంభించడం లేదు. అది సినిమా పేరు మాత్రమే. ఈ విషయాన్ని తెలుపుతూ 'బకాసుర రెస్టారెంట్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను పంచుకున్నారు. కమెడియన్ ప్రవీణ్, వైవా హర్ష ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'బకాసుర రెస్టారెంట్'. శుక్రవారం ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి, కేజీఎఫ్ గరుడరామ్, ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఎస్‌జే శివ దర్శకుడిగా పరిచయం కాబోతున్న ఈ చిత్రం ఎస్‌జే మూవీస్ పతాకంపై రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు మాట్లాడుతూ.. హంగర్ కామెడీ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రానుందన్నారు. ప్రవీణ్ కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందన్నారు. కొత్తదనం కోరుకునే ప్రేక్షకులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందన్నారు.

## శ్రీనిధి మొత్తానికి కొట్టేసింది..!



హీరోయిన్ గా ఛాన్స్ రావడం ఒక ఎత్తైతే కెరీర్ ని సక్సెస్ పాత్ లో నడిపించడం అనేది చాలా ఇంపార్టెంట్. ఈ క్రమంలో కొందరు భామలు ఎంత ఊపు మీద వచ్చారో అదే ఊపులో బయటకు వెళ్తారు. ఐతే కెరీర్ ని కన్ సిస్టెంట్ సక్సెస్ లను మెయిన్ టైన్ చేయాలంటే చాలా ఫోకస్ గా ఉండాలి. ఒకటి రెండు సినిమాలు చేసి ఆ తర్వాత ఇష్టం వచ్చినట్టుగా చేస్తే జనాలు కూడా పట్టించుకోవడం మానేస్తారు. ఫ్లాప్ పడిన తర్వాత ఎప్పుడెప్పుడు సక్సెస్ వస్తుందా అనే హోప్ తో పనిచేస్తుంటారు. పాన్ ఇండియా హిట్ కొట్టినా సరే ఒక ఫ్లాప్ పడితే మాత్రం రిస్క్ లో పడినట్టే. తిరిగి హిట్ కొట్టేదాకా కాస్త కంగారు ఉంటుంది.

ఐతే అలాంటి ఒక సందర్భం నుంచి హిట్ తో ట్రాక్ లోకి వచ్చింది శ్రీనిధి శెట్టి. కె.జి.ఎఫ్ లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన ఈ అమ్మడు ఆ సినిమాల్లో క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంది. కె.జి.ఎఫ్ 1, 2 హిట్ తర్వాత వెంటనే ఐదారు ఛాన్స్ లు పట్టేస్తుందని అనుకున్నారు. కానీ అది కుదరలేదు. బహుశా అమ్మడే కావాలని తనకు నచ్చిన కథ కోసం వెయిట్ చేసి ఉండొచ్చు. ఐతే కె.జి.ఎఫ్ తర్వాత ఏరి కోరి చియాన్ విక్రమ్ తో కోబ్రా సినిమా చేసింది శ్రీనిధి శెట్టి. ఆ సినిమా ఫలితం అమ్మడికి షాక్ ఇచ్చింది. సూపర్ హిట్ కథలను వదిలి విక్రం సినిమా అయితే వర్క్ అవుట్ అవుతుంది అనుకున్న అమ్మడికి మైండ్ బ్లాక్ అయ్యింది. అందుకే మళ్లీ డైలమాలో పడింది. ఐతే తెలుగు నుంచి ఇదివరకు వచ్చిన ఛాన్స్ లు కాదన్న ఈ బ్యూటీ సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా సినిమాకు ఓకే చెప్పింది. ఆ సినిమా టైంలోనే నాని హిట్ 3 కి సెలెక్ట్ అయ్యింది. విచిత్రం ఏంటంటే తెలుసు కదా ఇంకా రిలీజ్ కాలేదు కానీ హిట్ 3 రిలీజై సక్సెస్ టాక్ సొంతం చేసుకుంది.నాని ఈమధ్య ఏ సినిమా చేసినా కూడా అదిరిపోతుంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో హిట్ 3 అంటూ మరో విధ్వంసం సృష్టించాడు నాని. ఈ సినిమాలో హీరోయిన్ గా నటించిన శ్రీనిధి శెట్టికి లక్ కలిసి వచ్చింది. మొత్తానికి కోబ్రా తో షాక్ తిన్న శ్రీనిధి హిట్ 3 తో హిట్ ట్రాక్ ఎక్కింది. నెక్స్ట్ సిద్ధు తో తెలుసు కదా సినిమా లైన్ లో ఉంది. తప్పకుండా ఈ కాంబో సంథింగ్ స్పెషల్ గా ఉంటుందని చెప్పొచ్చు.

## రెండు ఓటిటిల్లోకి ఓదెల-2 మూవీ




ఇటీవల విడుదలైన 'ఓదెల 2' మూవీ ఓటిటిలోకి వచ్చేసింది. తమన్నాతో పాటు హెబ్బాపటేల్, వశిష్ట ఎన్ సింహా, మురళీ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ మూవీకి డైరెక్టర్ సంపత్ నంది కథను అందించాడు. ఈ మూవీకి అశోక్ తేజ దర్శకత్వం వహించాడు. ప్రేతాత్మకు, నాగసాధువుకు మధ్య పోరాటం నేపథ్యంలో సంపత్ నంది ఈ కథను రాసుకున్నారు. ఈ నెల 17న రిలీజైన ఈ మూవీ లో ప్రతి ఒక సీన్ డైలాగ్.. భయనకం గానే ఉన్నాయి. ప్రేక్షకులు కూడా బాగా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా తమన్నా ఎంట్రీ ఇచ్చిన తర్వాత కథలో కొంత వైవిధ్యం కనిపిస్తుంది. మునుపెన్నడూ చూడని విధంగా తమన్న తనలోని కొత్త కోణాని చూపించింది. మొదటి భాగంలో కొంత అడల్ట్ కనిపించినప్పటికి.. ఈ రెండో భాగం మాత్రం చాలా డీసెంట్‌గా తీశాడు. కానీ కొంత మంది రొటీన్ స్టోరీలైన్‌తో పాటు ప్రేతాత్మతో నాగసాధువు పోరాటాన్ని పవర్‌ఫుల్‌గా చూపించలేకపోయాడు డైరెక్టర్ అంటూ కామెంట్స్ వినిపించాయి. అయినప్పటికి నాగసాధువుగా తమన్నా యాక్టింగ్‌కు మాత్రం ప్రశంసలు దక్కాయి.ఇక తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ క్షి రిలీజ్ కు సిద్ధం అయింది. ఓదెల 2 మూవీ డిజిటల్ స్ట్రీమ్రింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకున్నది. ఈ నెల 16 నుంచి మూవీ స్ట్రీమింగ్ కానున్నట్లు- సమాచారం. దీని గురించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అయితే అమెజాన్ ప్రైమ్‌తో పాటు- ఆహా ఓటీటీలోనూ ఓదెల 2 మూవీ స్ట్రీమ్రింగ్ కానుంది. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

## నటనకు గుడ్‌బై చెప్పేస్తానేమో : అజిత్



కోలీవుడ్ స్టార్ హీరో, పద్మ భూషణ్ అజిత్ కుమార్ తెలుగు ప్రేక్షకులకి కూడా చాలా సుపరిచితం. ఆయన నటించిన చాలా సినిమాలు తెలుగులో రిలీజై ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి. ఇటీవల అజిత్ సినిమాల కన్నా కూడా మోటార్ రేసింగ్ పై ఎక్కువగా దృష్టి సారించాడు. మోటర్ రేసింగ్‌లో తల ఎన్నిసార్లు గాయపడ్డా కూడా దానిని వీడడం లేదు. అయితే తాజాగా ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్ ఇప్పుడు అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది. ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. నేను ఎప్పుడు నటన నుండి వైదొలుగుతానో తెలియదు. బలవంతంగా వీడాల్సి రావచ్చు. నేను ఏ విషయాన్నైన కూడా తేలికగా తీసుకోకూడదు అనుకుంటు-న్నా. ప్రేక్షకులు నా నటన గురించి ఫిర్యాదు చేస్తారేమో, అప్పుడు వైదొగలగక తప్పదు. ఒకవేళ నన్ను అంతా ఆదరిస్తున్నప్పుడే తప్పుకుంటానేమో. జీవితం చాలా విలువైనది. నేను నా కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. నా స్నేహితులు క్యాన్సర్‌తో పోరాడుతున్నారు. అలాంటి వారిని చూసినప్పుడు జీవితం విలువ ఏంటో అర్థమవుతుంది. సమయాన్ని వృధా చేయకుండా నా లైఫ్‌లోని ప్రతిక్షణాన్ని ఆస్వాదించాలని అనుకుంటున్నా అని అజిత్ అన్నారు. తాను యాక్సిడెంటల్ స్టార్ అని అన్నాడు. రంగుల ప్రపంచంలో భాగం కావాలని తాను ఎప్పుడూ ఎ÷-లాన్ చేసుకోలేదని అనుకోకుండా నటు-దయ్యానంటూ అజిత్ అన్నారు. నటనపై ఎప్పుడు దృష్టి పెట్టలేదు. యాక్సిడెంటల్ స్టార్‌ని నేను. స్కూల్ చదువుల తర్వాత ఆటోమొబైల్ రంగంలో పని చేసాను??? అని అజిత్ తెలిపారు. 18 ఏళ్లు ఉన్నపుడు రేసింగ్ స్టార్ట్ చేశాను. రేసింగ్ ఖర్చుతో కూడుకున్న పని అవ్వటంతో మా అమ్మానాన్నలు ఆర్థికంగా నాకు అంతగా సపోర్ట్ చేయలేకపోయారు. అయిన నేను వెనక్కి తగ్గలేదు. ఓ రోజు నేను రేస్ ట్రాకులో ఉండగా.. మోడల్ కోఆర్డినేటర్ నా దగ్గరకు వచ్చి మోడలింగ్‌లో ఆసక్తి ఉంటే తనను కలవమని ఓ కార్డ్ ఇచ్చి వెళ్లాడు. రేసింగ్ కోసం డబ్బులు వస్తాయి కాబట్టి ఓకే చెప్పాను. మోడలింగ్‌లో వచ్చిన డబ్బుల్ని రేసింగ్ కోసం వాడేవాడిని. ఓ సారి తెలుగు సినిమా ఆడిషన్‌కు కాల్ రాగా, నాకు తెలుగు రాదు కాబట్టి నేర్చుకున్నా. మా కుటు-oబానికి సినిమాలతో అస్సలు సంబంధం లేదు కాబట్టి వారు భయపడ్డారు. వారికి నచ్చజెప్పి సినిమాల్లోకి వెళ్లా. వ్యాపారంలో బాగా దెబ్బతినటం వల్ల నేను సినిమాల్లోకి వచ్చాను.. నా యాస కారణంగా కూడా చాలా విమర్శలు కూడా ఎదుర్కొన్నాను. పట్టు-దలతో అన్నిటిపై పట్టు- సాధించాను. సినిమాల విషయంలో ఎంతో నిజాయితీగా ఉన్నాను అంటూ అజిత్ పేర్కొన్నారు.

## విజయ్ దేవరకొండ 'కింగ్డమ్' నుంచి అదిరిపోయే పోస్టర్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్డమ్'. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ సరసన యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మూవీలో రౌడీ బాయ్ సరికొత్త లుక్ లో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్, ఇంటెన్స్ టైటిల్ టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ నెల 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి మరో వైల్డ్ పోస్టర్‌ను విడుదల చేశారు. కింగ్డమ్ మాసం పరిపాలించడానికి సిద్ధంగా ఉంది అనే క్యాప్షన్‌తో కొత్త పోస్టర్‌ను మేకర్స్ పంచుకున్నారు. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇక, ఈ చిత్రంపై రౌడీబాయ్ ఫ్యాన్స్ చాలా ఆశలుపెట్టుకున్నారు. ఇటీవల కాలంలో ఆయన నటించిన సినిమాలు బాక్సాఫీస్ దగ్గర తీవ్రంగా నిరాశపరచడంతో ఈ సినిమాతో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.

